సమస్యలుంటే సాక్షికి చెప్పండి
మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను కింద ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి
97053 47483
నంబర్‌ను సంప్రదించండి


అన్నానగర్‌లో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి గొలగాని శ్రీనివాస్


22వ వార్డులో సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న పీతల గోవింద్


15వ వార్డులో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్న అప్పారి గిరిబాబు

ఆదరణ పంచుతూ.. ఆప్యాయత కురిపిస్తూ..

వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ విస్తృత ప్రచారం


18వ వార్డులో ప్రచారంలో భాగంగా ఎంవీవీకి హారతి ఇస్తున్న మహిళ


16వ వార్డులో ప్రచారం చేస్తున్న మొల్లి అప్పారావు


12వ వార్డు నెహ్రూనగర్‌లో ప్రచారం చేస్తున్న ఎంవీవీ సత్యనారాయణ

ఆరిలోవ: తూర్పు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి రోజూ వార్డుల్లో విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం జీవీఎంసీ 12వ వార్డులో ర్యాలీ నిర్వహించారు. వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణి, కార్యకర్తలతో కలిసి అన్ని కాలనీల వీధుల్లో తిరిగారు. పార్టీ జెండాలు పట్టుకుని కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ ఇంటింటికి వెళ్లి మహిళలు, వృద్ధులు, యువకులను కలిసి ఆప్యాయంగా పలకరించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేద, మధ్య తరగతి ప్రజలు ఎంతో మేలు పొందారన్నారు. టీవీసీ పాయింట్ వద్ద ప్రారంభమైన ఈ ప్రచారం నెహ్రూనగర్, దుర్గానగర్, లీలాసుందరినగర్, జ్యోతినగర్, సూర్యతేజానగర్, చినగదిలి, పెదగదిలి వరకు సాగింది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పి.వి.నారాయణ, ఎస్సీ సెల్ జోనల్ ఇన్‌చార్జి అల్లంపల్లి రాజబాబు, స్థానిక నాయకులు కన్నేటి సుబ్బారెడ్డి, చొక్కర శేఖర్, అర్జున్, మోహన్, రత్నం, రాజులమ్మ పాల్గొన్నారు.

11వ వార్డులో..

జీవీఎంసీ 9, 10, 11, 12, 13 వార్డుల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. 11వ వార్డు తోటగరువు, అన్నానగర్‌లో మంగళవారం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి గొలగాని శ్రీనివాస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా ఎంవీవీ సత్యనారాయణను, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఒమ్మి చిన్నారావు, వెంకటరావు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఏయూ క్యాంపస్: వైఎస్సార్‌సీపీ తరఫున 22వ వార్డులో ఆ పార్టీ వార్డు అధ్యక్షుడు పీతల గోవింద్ ఇంటింటి ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. పార్టీ జీవీఎంసీ 21వ వార్డు అధ్యక్షుడు మధుపాడ రవికుమార్ చినవాల్తేరులోని తమిళవీధిలో గడపగడపకు కార్యక్రమం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా ఎంవీవీ సత్యనారాయణ, ఎంపీగా బొత్స ఝాన్సీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీ కార్యకర్తలతో కలిసి వీధుల్లో ర్యాలీగా వెళుతూ ఓటర్లను పలకరిస్తూ ప్రచారం చేశారు.

బీచ్ రోడ్డు: జీవీఎంసీ 15వ వార్డు సింహాద్రిపురంలోని 278 బూత్‌లో వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి అప్పారి గిరిబాబు ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి మళ్లీ వైఎస్సార్‌సీపీ ఎందుకు అధికారంలోకి రావాలో ప్రజలకు వివరించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ వార్డు ప్రెసిడెంట్ పీలా వెంకట్, బూత్ కన్వీనర్ బుగతా ఏసురత్నం, మెర్సీ, సత్తిబాబు, చెన్న రామచంద్ర, చొక్కర శేఖర్, త్రినాథరావు, పైడినాయుడు, ధర్మ, తదితరులు పాల్గొన్నారు..

జీవీఎంసీ 16వ వార్డు కేఆర్ఎం కాలనీలో వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకుడు మొల్లి అప్పారావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడిచిన ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని ఇంటింటికి వెళ్లి వివరించారు.

జీవీఎంసీ 28వ వార్డు రామ్‌నగర్‌లో వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి పల్లా దుర్గారావు ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ ఐదేళ్లు సీఎం జగన్ కృషితో సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే వచ్చాయని వివరించారు.

ఎంవీపీ కాలనీ: విశాఖ ఎంపీ, వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ ఎన్నికల ప్రచారం మంగళవారం 18వ వార్డులో జోరుగా సాగింది. 18వ వార్డు గొల్లవీధి, ఎంవీపీ కాలనీల్లో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం ఓటర్లు మరోసారి వైఎస్సార్‌సీపీని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయచందర్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పీవీ నారాయణ, వాసుపల్లి ఎల్లాజీ, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పాల్గొన్నారు. జీవీఎంసీ 17వ వార్డు 156వ పోలింగ్ బూత్ పరిధిలో వైఎస్సార్‌సీపీ స్థానిక నాయకులతో కలిసి కార్పొరేటర్ గేదెల లావణ్య ఇంటింటి ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు వాసు, చింటూ, అచ్చిబాబు పాల్గొన్నారు.


28వ వార్డులో ఇంటింటికి ప్రచారం చేస్తున్న పల్లా దుర్గారావు


21వ వార్డులో వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలపాలని కోరుతున్న మధుపాడ రవికుమార్


17వ వార్డులో వృద్ధురాలికి కరపత్రం అందిస్తున్న కార్పొరేటర్ గేదెల లావణ్య తదితరులు

ఎంపీ ఎంవీవీ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరికలు


పార్టీలో చేరిన వారితో ఎంపీ ఎంవీవీ, తదితరులు

ఎంవీపీ కాలనీ: కొత్త రేసపువానిపాలెం, పాత రేసపువానిపాలెంకు చెందిన 50 మందికి పైగా యువకులు జనసేన, టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. మంగళవారం సాయంత్రం లాసన్స్‌బే కాలనీలోని వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కార్యాలయంలో 19వ వార్డు పార్టీ అధ్యక్షురాలు సూరాడ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో వారికి ఎంవీవీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా రంజక పాలనకు ఆకర్షితులమై వైఎస్సార్‌సీపీలో చేరినట్లు వారు వెల్లడించారు. సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ అఖండ విజయానికి పెద్ద ఎత్తున కృషి చేయాలని ఈ సందర్భంగా వారికి ఎంవీవీ సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పీవీ నారాయణ, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

స్వతంత్ర అభ్యర్థి ఖాన్ వినూత్న ప్రచారం


బీచ్ రోడ్డులో రిక్షాపై ప్రచారం చేస్తున్న ఖాన్

ఏయూ క్యాంపస్: విశాఖ ఎంపీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న న్యాయవాది ఎం.జి.ఎం .ఖాన్ వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. మంగళవారం సాయంత్రం బీచ్ రోడ్డులో రిక్షా తొక్కుతూ తన మిత్రులతో కలిసి ప్రచారం చేశారు. తన సీరియల్ నంబర్ 22 అని బీచ్‌రోడ్డులోని సందర్శకులకు వివరించారు. కరపత్రాలు పంపిణీ చేశారు.

యువకుడి అదృశ్యం

మర్రిపాలెం: కంచరపాలెం ఐదో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మతిస్థిమితం లేని ఓ యువకుడు అదృశ్యమైన ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలిలా.. కంచరపాలెం గంగన్ననగర్‌లో తల్లిదండ్రులతో కలిసి నివసిస్తున్న వి.సత్యనారాయణ గత నెల 27న ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. అతడి తల్లిదండ్రులు హోటల్‌లో పనిచేస్తారు. గత నెల 27న రాత్రి వారిద్దరు పనులు పూర్తి చేసుకుని ఇంటికి వచ్చి చూసేసరికి కుమారుడు కనిపించలేదు. అంతటా వెతికినా ప్రయోజనం లేకపోవడంతో యువకుడి తల్లి వి.గుణ సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ ఎస్.భాస్కరరావు నేతృత్వంలో హెడ్ కానిస్టేబుల్ రమేష్ రెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

క్లుప్తంగా

ఎమ్మెల్యే అభ్యర్థుల ఖర్చుల చిట్టా పరిశీలన రేపు

ఆరిలోవ: తూర్పు నియోజకవర్గంలో ఈ నెల 13న జరగనున్న సాధారణ ఎన్నికల్లో పోటీలో నిలిచిన ఎమ్మెల్యే అభ్యర్థులకు సంబంధించిన ఖర్చుల చిట్టా తనిఖీ గురువారం జరగనుంది. భారత ఎన్నికల కమిషన్ నియమించిన వ్యయ పరిశీలకులు సూర్యాబాగ్ జీవీఎంసీ కార్యాలయంలో ఆ రోజు ఉదయం 9.30 గంటలకు అభ్యర్థుల ఖర్చులు పరిశీలించనున్నట్లు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, జేసీ మయూర్‌అశోక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నామినేషన్ వేసినప్పటి నుంచి ఏప్రిల్ 30 వరకు ఇచ్చిన అకౌంట్స్ రిజిస్టర్లలో నమోదు చేసి, వాటికి సంబంధించిన రసీదులు, ఓచర్లు, బ్యాంక్ పాస్ పుస్తకాలు తీసుకొని సూర్యాబాగ్ జీవీఎంసీ కార్యాలయంలో జరగనున్న సమావేశానికి హాజరుకావాలని ఆయన సూచించారు.

ఘనంగా పోలమాంబ మారువారం పండగ


అమ్మవారికి పూజలు చేస్తున్న పురోహితులు

ఏయూ క్యాంపస్: స్థానిక పోలమాంబ ఆలయంలో మారువారం పండగ ఘనంగా జరిగింది. మంగళ వారం ఉదయం నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాన్ని పువ్వులతో సుందరంగా అలంకరించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశారు. తాగునీరు, మజ్జిగ, ప్రసాదం పంపిణీ చేశారు. ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించినట్లు ఆలయ ఈవో కె.గాయత్రి తెలిపారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ


పుస్తకాలతో విద్యార్థులు

ఏయూ క్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యార్థులకు ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సామాజిక సాంస్కృతిక పుస్తకాలను పంపిణీ మంగళవారం పంపిణీ చేశారు. న్యూక్లియర్ సైన్స్ విభాగంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య పి.వి.లక్ష్మీనారాయణ చేతుల మీదుగా పుస్తకాలు అందజేశారు. బైరిశెట్టి మల్లికార్జున్ రచించిన ఈ పుస్తకం గ్రూప్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఉపయుక్తంగా నిలుస్తుంది. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎ.దుర్గాప్రసాద్, టి.రామారావు, సురేష్, ఏబీవీపీ రాష్ట్ర విశ్వవిద్యాలయం కన్వీనర్ కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. త్వరలో సివిల్స్ మాక్ టెస్ట్‌ని ఏయూలో నిర్వహిస్తామన్నారు.

'మహిళల మధ్య ఘర్షణపై అసత్య ప్రచారం'

ఎంవీపీ కాలనీ: జీవీఎంసీ 17వ వార్డు ఆదర్శనగర్‌లో జరిగిన ఘర్షణకు సంబంధించి తన భర్త గేదెల నాగరాజుకు గానీ, వైఎస్సార్‌సీపీకి గానీ ఎలాంటి సంబంధం లేదని ఆ వార్డు కార్పొరేటర్ గేదెల లావణ్య ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఆ ఘర్షణ కేవలం ఇద్దరు మహిళల మధ్య చోటు చేసుకుందని పేర్కొన్నారు. కొన్ని పత్రికలు ఈ ఘటనను తన భర్త నాగరాజుకు ఆపాదించడంతో పాటు మహిళపై పార్టీ శ్రేణులు దాడి అంటూ వార్తలు రాయడం దారుణమని ఆమె పేర్కొన్నారు.

సరైన సమయంలో టీకాలు వేయాలి

బీచ్ రోడ్డు: ఐదేళ్ల లోపల పిల్లలకు సరైన సమయంలో అన్ని రకాల టీకాలు వేయాలని ప్రముఖ పిల్లల వైద్యుడు డాక్టర్ రాధాకృష్ణ తెలిపారు. ప్రపంచ ఇమ్యూనైజేషన్ వారం సందర్భంగా మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో అత్యంత కీలక పాత్ర టీకాలదన్నారు. ఐఏపీ ద్వారా సిఫార్సు చేసిన రోగ నిరోధకత షెడ్యూల్ గురించి తల్లిదండ్రులు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
వైజాగ్ ఈస్ట్
7331119904, 9912440606

ఏయూ ఇంజినీరింగ్ కళాశాల ఆదర్శంగా నిలవాలి


ప్రసంగిస్తున్న వీసీ ప్రసాదరెడ్డి

ఏయూ క్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో విభాగాధిపతులతో ఆయన సమావేశమయ్యారు. ముందుగా ఏయూ ఇంజినీరింగ్ కళాశాలకు స్వయం ప్రతిపత్తి హోదా పునరుద్ధరించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. విభాగాధిపతులు, ఆచార్యులు, సిబ్బంది సహకారంతో ఇది సాకారమైందని చెప్పారు. రానున్న ఏడాది కాలంలో నిర్వహించాల్సిన పలు లక్ష్యాలపై దిశానిర్దేశం చేశారు. అటానమస్ హోదా పునరుద్ధరణ ఫలితంగా నూతన మార్గదర్శకాలు అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి విభాగం, ఆచార్యులు పలు లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని వ్యక్తిగత, కళాశాల ఉన్నతికి పాటుపడాలని వీసీ సూచించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.శశిభూషణరావు, ఆచార్యులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే మత్స్యకారుల అభ్యున్నతి


18వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న పేర్ల విజయందర్ తదితరులు

ఎంవీపీ కాలనీ: మత్స్యకారుల అభ్యున్నతి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే జరిగిందని రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయచందర్ అన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మంగళవారం 18వ వార్డు అప్పుఘర్, వాసవానిపాలెంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచా రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఇంటికీ సంక్షేమాన్ని చేరువ చేశారన్నారు. మత్స్యకారుల జీవన ప్రమాణాలు పెంచుతూ పలు పథకాలను అమలు చేశారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్న తీరు, వైఎస్సార్‌సీపీ భవిష్యత్‌లో విశాఖ అభివృద్ధికి చేయనున్న కృషిపై ఓటర్లకు అవగాహన కల్పించారు. తూర్పు ఎమ్మెల్యేగా ఎంవీవీ సత్యనారాయణను, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీని ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 18వ వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వాసుపల్లి ఎల్లాజీ, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'సమాజాన్ని తట్టిలేపిన శ్రీశ్రీ కవిత్వం'


ప్రసంగిస్తున్న ఆచార్య జర్ర అప్పారావు

ఏయూ క్యాంపస్: సమాజాన్ని తట్టిలేపే విధంగా శ్రీశ్రీ కవిత్వం ఉంటుందని తెలుగు విభాగాధిపతి ఆచార్య జర్ర అప్పారావు అన్నారు. మంగళవారం శ్రీశ్రీ జయంతి సందర్భంగా విభాగంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముందుగా శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అప్పారావు మాట్లాడుతూ ఆధునిక సమాజాన్ని చైతన్యపరిచిన మహా జ్వాలగా శ్రీశ్రీ రచనలు నిలుస్తాయన్నారు. మట్టి మనుషుల జీవితాన్ని దర్శింపచేయగల శక్తి ఆయన రచనలకు ఉందన్నారు. మహా ప్రస్థానం వంటి కావ్యాలు ఎంతో మందిని కదిలించాయని, కార్మికులు, కర్షకుల పక్షాన నిలిచి సమాజాభ్యుదయ కవిత్వాన్ని ఆయన అందించారన్నారు. విభాగ గౌరవ ఆచార్యులు వెలమల సిమ్మన్న ప్రత్యేక ప్రసంగం చేశారు. అనంతరం విద్యార్థుల కవితా గానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎ.సీతారత్నం, డాక్టర్ ఎ.ఈశ్వరమ్మ, డాక్టర్ బి.వెంకటస్వామి, డాక్టర్ కె.రత్నశేఖర్, డాక్టర్ పి.లావణ్య, డాక్టర్ వెంకటేశ్వర్లు, గంట్ల శ్రీనుబాబు, పరిశోధక విద్యార్థులు, అధ్యాపకేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే సీఎం జగన్‌కు పరమావధి


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ


సిద్ధం సభకు హాజరైన ప్రజలు

ఏయూ క్యాంపస్: ప్రజా సంక్షేమమే పరమావధిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిందని వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గ అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. మంగళవారం సాయంత్రం 22వ వార్డు పరిధిలో నిర్వహించిన సిద్ధం సభలో ఆయన మాట్లాడారు. గత 58 నెలలుగా రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అవిశ్రాంతంగా పని చేశారన్నారు. ఆచరణ సాధ్యమైన హామీలను మాత్రమే వైఎస్సార్‌సీపీ సర్కారు ఇస్తుందని, ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందన్నారు. ఇటీవల విడుదల చేసిన మేనిఫెస్టో నవరత్నాలకు కొనసాగింపుగా నిలుస్తూ, ప్రజలకు మరింత సంక్షేమాన్ని అందిస్తుందన్నారు. ఎమ్మెల్యేగా మూడు పర్యాయాలు గెలుపొందిన వెలగపూడి కేవలం తన మద్యం వ్యాపారం పెంచుకోవడానికి, ఆస్తులు కూడబెట్టుకోవడానికే ఆసక్తి చూపారని ఆరోపించారు. ఏనాడు ప్రజల సంక్షేమం పట్టించుకోలేదన్నారు. అవ్వాతాతల హృదయాల్లో సుస్థిర స్థానం జగన్ సాధించారని, వార్డులో 3 వేల మందికి ఇళ్ల పట్టాలు అందించామన్నారు. కోవిడ్ సమయంలో సైతం విద్య, వైద్యం, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ వ్యవస్థలన్నీ సక్రమంగా, సమర్థవంతంగా పనిచేసేలా ముఖ్యమంత్రి కృషి చేశారన్నారు. ఇటువంటి మంచి మనసున్న వైఎస్ జగన్‌ను మరో పర్యాయం ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో తనను ఎమ్మెల్యేగా, ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిలను గెలిపించాలని ఎంవీవీ కోరారు. నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ పూర్తి స్థాయిలో సంక్షేమం, అభివృద్ధిని చేరువ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, రాష్ట్ర కార్యదర్శి పి.వెంకటనారాయణ, వార్డు అధ్యక్షుడు పీతల గోవింద్, ఎస్సీ విభాగం జోనల్ ఇన్‌చార్జి అల్లంపల్లి రాజబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోని శివరామకృష్ణ, మత్స్యకార నాయకులు వాసుపల్లి జానకీరామ్, మువ్వల సురేష్, ఇన్‌చార్జిలు, డైరెక్టర్లు, చైర్మన్లు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి


మాట్లాడుతున్న నరవ ప్రకాశరావు

ఆరిలోవ: బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అందరూ సమష్టిగా కృషి చేయాలని బాల వికాస్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నరవ ప్రకాశరావు కోరారు. జాతీయ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ బాలికల వసతి గృహంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్ తర్వాత బాల కార్మికుల సంఖ్య పెరిగిందన్నారు. బాలలను కార్మికులుగా మార్చకుండా చదివించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. విద్యా హక్కు చట్టం పూర్తి స్థాయిలో అమలు జరిగినప్పుడే బాల కార్మికులు సంఖ్య తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గృహం పర్యవేక్షణాధికారి ఎ.వి.సునీత, సిబ్బంది, ఫౌండేషన్ సభ్యులు చాట్ల బాబూరావు రెడ్డి, హుస్సేన్ పాల్గొన్నారు.



సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వైజాగ్ ఈస్ట్
9010133346
Office mail : sakshiadvtvsp@gmail.com